తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం 18 డిసెంబర్ 2025
పేజీలు : 8
Follow :



## ఉపాధి హామీ పథకంలో మహాత్మ గాంధీ పేరు మార్పు ఆలోచనను మానుకోవాలి

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, చింతకుంట్ల వెంకన్న



**తుంగతుర్తి డిసెంబర్ 17 (జనంసాక్షి)**
ఎంతోమంది పేద ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు లో గల మహాత్మా గాంధీ పేరు ను కేంద్ర ప్రభుత్వం తొలగించడం ఆలోచనను విరమించుకోవాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు, బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా సత్యాగ్రహం, అహింసా పద్ధతులలో బ్రిటిష్ వారితో పోరాడి దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుని పేరును తొలగించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు, దేశం నుండి. బ్రిటిష్ వారిని ప్రారదోలి దేశానికి స్వతంత్రం తెచ్చిన మహనీయుని పేరును కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆ మహాత్మ గాంధీ పేరు లేకుండా మార్పు చేయడం ఆయనను అవమానపరచడమే అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మా గాంధీ పేరును యధావిధిగా అదే పేరుతో అమలు చేయాలన్నారు.

## ఫలితాల ప్రకటనలో జాప్యం చేయవద్దు

### పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**దేవరకొండ, డిసెంబర్ 17 (జనంసాక్షి)**
మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ మండలం, తాటికల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ కోసం చేసిన ఏర్పాట్లు, బ్యారికేడింగ్,ఓటింగ్ కంపార్ట్మెంట్లు, హెల్ప్ డెస్క్,ఫస్ట్ ఎయిడ్,తదితర ఏర్పాట్లు పరిశీలించి అప్పటివరకు పోలైన ఓట్లు,పోలింగ్ శాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే మధ్యాహ్నం 2 గంటలకు ఎట్టి పరిస్థితులలో ఓట్ల లెక్కింపు ప్రారంభం కావాలని ,ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ముందే సమాచారం ఇచ్చారా ? అని ఆర్ ఓ ను అడిగి తెలుసుకున్నారు.

మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న అన్ని కౌంటింగ్ కేంద్రాల పరిధిలో నిర్దేశించిన సమయం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కావాలని, సాయంత్రం 5 లేదా 6 గంటల లోపు అన్నిచోట్ల కౌంటింగ్ పూర్తి చేసి ఫలితాలను ప్రకటించాలని డిపిఓ ను ఆదేశించారు. ఫలితాల ప్రకటనలో జాప్యం చేయవద్దని ఆర్ ఓ లకుతెలిపారు .సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని చెప్పారు.కౌంటింగ్ కేంద్రంలోకి ఎన్నికల విధులు నిర్వహించే వారు తప్ప ఇతరులెవ్వరిని అనుమతించవద్దని చెప్పారు.కౌంటింగ్,ఫలితాల వెల్లడి,అవసరమైతే రీకౌంటింగ్ నిర్ణయం పూర్తిగా స్టేజ్- 2 ఆర్ ఓ దేనని అన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఎక్కడైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే పోలీస్ లకు తెలియజేయాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సిసి టివి ల పర్యవేక్షణలో చేయాలన్నారు. కౌంటింగ్ సరళిని తనతో పాటు,జిల్లా ఎన్నికల పరిశీలకులు,రాష్ట్ర ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు వెబ్ క్యాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పీ సీఈవో శ్రీనివాసరావు, దేవరకొండ తహసిల్దార్ ,ఆర్ ఓ లు,తదితరులు ఉన్నారు.

## స్నేహితులకు వరించిన ఉపసర్పంచ్ పదవులు



**మునగాల,( జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లా మునగాల మండలం నరసింహుల గూడెం ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఇద్దరు బాల్య స్నేహితులు నరసింహుల గూడెం గ్రామానికి చెందిన మొగిలిచర్ల సీతారాములు, ప్రక్క గ్రామం రేపాల గ్రామానికి చెందిన తుమ్మ సతీష్ స్నేహితులు డిసెంబర్ 14వ తేదీన స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులుగా విజయం సాధించి ఉప సర్పంచ్ పదవి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పోటీ చేయడం జరిగిందని జిల్లాలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి శ్రమిస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఈ యువతకు అవకాశాలు కల్పించాలని వారు అన్నారు.

## వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ పరిశీలన



**దేవరకొండ, డిసెంబర్ 17 (జనంసాక్షి)**
మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల లో భాగంగా బుధవారం దేవరకొండ డివిజన్లో నిర్వహించిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కోర్ర లక్ష్మీ ,జోన్ - 6 డి ఐ జి, ఎల్. ఎస్ చౌహాన్ , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు దేవరకొండ సమీపంలోని రోడ్లు, భవనాల అతిథి గృహం లో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా కౌంటింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఆర్వోలకు, కౌంటింగ్ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా సమస్యాత్మక కౌంటింగ్ కెనాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి డి ఐ జి, జిల్లా ఎస్పీ లు ప్రత్యక్షంగా ఆయా కేంద్రాలకు వెళ్లి ఎలాంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్,దేవరకొండ ఆర్ డి ఓ రమణా రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, ఇతర అధికారులు వీరి వెంట ఉన్నారు.



## ఓటుకు పోటెత్తిన జనం

- దేవరకొండ రెవెన్యూ డివిజన్లో 87.59 శాతం పోలింగ్ నమోదు
- 88.87 పురుషుల పోలింగ్ శాతం
- 88.58 మహిళల పోలింగ్ శాతం
- 45.00 ఇతరుల పోలింగ్ శాతం
- పోలింగ్ సరళిని పరిశీలించిన ఎన్నికల అధికారులు
- కట్టుదిట్టమైన పోలీసు భద్రత

**దేవరకొండ, డిసెంబర్ 17(జనం సాక్షి)**
పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు పల్లె ఓటర్లు ఉత్సాహం చూపించారు. మూడో విడత ఎన్నికలో బుధవారం భారీగా తరలివచ్చి హక్కును వినియోగించుకున్నారు. దేవరకొండ రెవెన్యూ డివిజన్లో 9 మండలాలలో 269 గ్రామ పంచాయతీల గాను 42 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అవ్వగా మిగిలిన 227 గ్రామపంచాయతీలకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. రెవెన్యూ డివిజన్లో మొత్తంగా 87.59 శాతం పోలింగ్ జరిగిందని అధికారులు వెల్లడించారు. మూడో విడత పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.ఉదయం 9 గంటలకు 29.06 శాతం పోలింగ్ జరగగా, 11 గంటలకు 57.89 శాతం పోలింగ్ జరిగింది. ఒకటి గంటల వరకు దేవరకొండ రెవెన్యూ డివిజన్లో 87.59 శాతం పోలింగ్ నమోదు అయ్యింది.దేవరకొండ రెవెన్యూ డివిజన్లోని 257135 మంది ఓటర్లకు గాను 225215 మంది ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు.128622 పురుష ఓటర్లలో 114310 పురుష ఓటర్లు తమ ఓటు వినియోగించుకున్నారు. 88.58 శాతం పురుష ఓటర్లు పోలింగ్ నమోదు అయ్యింది.128493 మహిళా ఓటర్లలో 113816 మహిళలు తమ ఓటును వినియోగించుకోవడంతో 88.58 శాతం మహిళ ఓటర్ల పోలింగ్ జరిగింది.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు వీరే

**నేరేడుచర్ల (జనంసాక్షి):**
మండలంలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా 19 గ్రామ పంచాయతీలలో 3 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, ఏకగ్రీవం కావడంతో మిగిలిన 16 గ్రామపంచాయతీలో ఎన్నికలు నిర్వహించారు. మండలంలో 11 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించారు,05 గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించారు. సర్పంచ్ ఎన్నికలో గెలిచిన అభ్యర్థుల వివరాలు.బోడల్ దిన్న గ్రామపంచాయతీ సర్పంచ్ గా వంగలా సుజాత జ్ఞానేశ్వర్ రెడ్డి176 ఓట్లతో గెలుపు, ఎల్లారం గ్రామంలో 103 ఓట్లతో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి దిండిగాల వనజ గెలుపు, జానల్ దిన్న గ్రామంలో 30 ఓట్లతో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి గజ్జి సరిత గెలుపు, రోళ్ళవారిగూడెంలో 04 ఓట్లతో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి బానోతు విజయ గెలుపు, లాల్ లక్ష్మీపురం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పర్వతం చిన్న వెంకన్న గెలుపు 101 ఓట్ల మెజార్టీతో విజయం,బక్కయ్య గూడెం శానం సుభద్ర రామయ్య 120 ఓట్లతో బిఆర్ఎస్ పార్టీ గెలుపు, వైకుంటపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బెజ్జం భవాని వెంకన్న 101 ఓట్లతో గెలుపు,చిల్లేపల్లి సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి కొడిద అపర్ణ మనోజ్ 396 మెజార్టీతో గెలుపు, మేడారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ పారేపల్లి సత్యనారాయణ 105 ఓట్లతో గెలుపు.
దాచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి చింతకుంట్ల వీరారెడ్డి 24 ఓట్లతో గెలుపు,కల్లూరులో కాంగ్రెస్ అభ్యర్థి చలసాని మంజుల శ్రీనివాస రావు 840 ఓట్ల మెజార్టీతో గెలుపు,ముకుందాపురంలో బిఆర్ఎస్ అభ్యర్థి పల్లె ఎల్లమ్మ 12 ఓట్లతో గెలుపు, సోమారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రహీమ్ 250 ఓట్లతో గెలుపు, కందులవారి గూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి ఊటుకూరి మాధవరెడ్డి 01 ఓటుతో గెలుపు, పెంచికల్ దీన్నే బిఆర్ఎస్ అభ్యర్థి చిన్నసోములు 11 ఓట్ల మెజార్టీతో గెలుపు, దిర్శించర్ల లో 459 ఓట్లతో లో కాంగ్రెస్ అభ్యర్థి బుర్రి. శ్రీనివాస్ గెలుపు.

# హుజూర్ నగర్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

## పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు

**హుజూర్ నగర్ రూరల్,డిసెంబర్ 17 ( జనంసాక్షి ):**
మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని గ్రామాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. హుజూర్ నగర్ మండలంలోని 11 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో ఒక స్థానం ఏకగ్రీవం కాగా, మిగిలిన 10 స్థానాలలో ఎన్నికలు జరిగాయి. బుధవారం పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించు కునేందుకు ఓటర్లు ప్రత్యేక శ్రద్ధను కనబరిచారు. అనంతరం జరిగిన లెక్కింపులో పోటాపోటీ ఉత్కంఠ పోరులో 06 స్థానాలలో అధికార కాంగ్రెస్ గెలువగా, 02 స్థానాలలో బి ఆర్ఎస్ పార్టీ, 01 స్థానం లో కాంగ్రెస్ రెబల్, 01 స్థానంలో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపొంది సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నారు
వివరాలు ఇలా ఉన్నాయి
1) బూరుగడ్డ (కాంగ్రెస్)
యరగాని రాధా నాగరాజు 1180 ఓట్ల మెజారిటీ తో గెలుపు
2) మర్రిగూడెం (కాంగ్రెస్)
షేక్ నజియా బేగం 50 ఓట్ల మెజారిటీతో గెలుపు
3) కరక్కాయల గూడెం (కాంగ్రెస్)
మచ్చ వెంకటేశ్వర్లు 687 ఓట్ల మెజార్టీతో గెలుపు
4) గోపాలపురం(కాంగ్రెస్ రెబల్)
నందిగామ శ్రీను 315 ఓట్ల మెజార్టీతో గెలుపు
5) వేపల సింగారం( కాంగ్రెస్)
చక్కర సైదమ్మ వీరారెడ్డి 120 ఓట్ల మెజార్టీతో గెలుపు
6) అమరవరం(కాంగ్రెస్)
కర్నాటి శిరీష వీరనాగిరెడ్డి 369 ఓట్ల మెజారిటీ తో గెలుపు
7) అంజలిపురం (ఏకగ్రీవం)
గోలి శ్రీనివాస్
8) లింగగిరి (కాంగ్రెస్)
మేడి సునీత రమణ 205 ఓట్ల మెజారిటీతో గెలుపు
9) సీతారాంపురం (బిఆర్ఎస్)
అద్దంకి సైదేశ్వరరావు 10 ఓట్ల మెజారిటీతో గెలుపు
10) శ్రీనివాసపురం(స్వతంత్ర అభ్యర్థి )
కట్టా శ్రీనివాసరావు245 ఓట్ల మెజారిటీతో గెలుపు
11) లక్కవరం (బిఆర్ఎస్)

# జాలాల్‌పూర్‌లో గాలి పంపు దగ్ధం



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 17 (జనంసాక్షి):** మండలంలోని జాలాల్‌పూర్ గ్రామంలో అయ్యప్ప గుడి సమీపంలో ఉన్న మరాఠి జమాల్‌కు చెందిన గాలి పంపు వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో గాలి పంపు పూర్తిగా దగ్ధమై, సుమారు రూ.3 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం. అగ్నిప్రమాదంలో ఎయిర్ కంప్రెసర్‌తో పాటు కొత్త టైర్లు, ట్యూబులు పూర్తిగా కాలిపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ ఇంజన్ సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

# కొండమల్లేపల్లి సర్పంచుగా పసునూరి యుగేందర్ రెడ్డి ఘనవిజయం



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 17 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పసునూరి యుగేందర్ రెడ్డి భారీ రికార్డ్ మెజారిటీతో ఘన విజయం సాధించారు. గ్రామ అభివృద్దే లక్ష్యంగా, ప్రజల సమస్యలే పరిష్కారంగా ఎన్నికల బరిలోకి దిగిన పసునూరి యుగేందర్ రెడ్డికి ప్రజలు అపూర్వ మద్దతు తెలిపారు. పసునూరి యుగేందర్ రెడ్డి గెలుపుతో కొండమల్లేపల్లి గ్రామంలో కొత్త మార్పులకు నాంది పలికారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని అభివృద్ధి పథంలో గ్రామాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. అనంతరం భారీ విజయం సాధించిన పసునూరి యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ నా విజయానికి సహకరించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు నాకు ఇచ్చిన అవకాశాన్ని అదృష్టంగా భావిస్తూ ప్రజల ఆశలను వమ్ము చేయకుండా ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధికి నా శాయశక్తుల కృషి చేస్తానన్నారు. నా విజయానికి సహకరించిన సమస్త గ్రామ ప్రజానీకానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, వార్డు సభ్యులకు, ఆత్మీయులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా : జనంపల్లి సర్పంచ్ బండ సరోజ



**రామన్నపేట, డిసెంబర్ 17 (జనంసాక్షి),:** జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని జనంపల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్నికైన బండ సరోజ అంజిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జనంపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధికి పట్టం కట్టాలని సర్పంచ్ గా నేను మంచి మెజారిటీ తో విజయం సాధించడం జరిగింది. ఈ నా గెలుపు కోసం ముందుండి నడిపించిన,సహకరించిన గ్రామ ప్రజలకు సహకరించిన అన్ని పార్టీల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తునాను. నేను గ్రామపంచాయతీ లో ప్రజలందరినీ, పార్టీ భేదం లేకుండా తన దగ్గరికి వచ్చిన ఏ సమస్య అయినా పార్టీలకతీతంగా పనిచేస్తానని, తనకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు అందరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తూ ఒక ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.



# ఎమ్మెల్యే కుంభంను కలిసిన శివారెడ్డిగూడెం నూతన సర్పంచ్ బొక్క మల్లారెడ్డి

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 17 (జనంసాక్షి):** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని బుధవారం శివారెడ్డిగూడెం గ్రామ నూతన సర్పంచ్ బొక్క మల్లారెడ్డి, ఉప సర్పంచ్ చిలుకల సంతోష్ యాదవ్, వార్డు సభ్యులు కందాడి విజయ విష్ణు రెడ్డి, గంగిరెడ్డి సందీప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, వారాల రామచంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రామకృష్ణారెడ్డి, వారాల నవీన్ రెడ్డి, బొక్క రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీజీ ఒక రాజకీయ పార్టీ నేత కాదు

**ఈ భారతదేశం యొక్క జాతిపిత**

**ప్రపంచానికి శాంతి అహింస సిద్ధాంతాలకు రూపకర్త**

**పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్**



**భువనగిరి, డిసెంబర్ 17 (జనంసాక్షి)**
కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీజీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చి ప్రధానమంత్రి మోడీ వికసిత్ భారత్ రోజువారి యోజన గా పేరు పెడుతూ పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టడాన్ని పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్వీ హోటల్లో సామాజిక ఆర్యవైశ్య వ్యాపార సీనియర్ సిటిజన్ అఖిలపక్ష రాజకీయ పార్టీల తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ఆర్యవైశ్య నాయకులు మంచికంటి కృష్ణమూర్తి,రాచమల్ల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య,సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ పాల్గొని మాట్లాడుతూ గత
యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజల కొరకు ప్రతిరోజు పని దొరికే విధంగా గ్రామాలలోనే పనిచేసుకునేటట్లుగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకొని వచ్చి గ్రామాలలో తండాలలో గూడాలలో అక్కడి ప్రజలు అక్కడనే పని చేసుకుని జీవనం కొనేసాగేటట్లుగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం పేరు మార్చాలని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో తీర్మానాన్ని ప్రవేశపెట్టడం నిరసిస్తూ జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం విరమించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించడం జరిగింది. అదేవిధంగా మహాత్మా గాంధీ పేరు తొలగించినట్లయితే అంచలవారిగా ఉద్యమాన్ని గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు సామాజిక ఆర్యవైశ్య వ్యాపార సీనియర్ సిటిజన్ అఖిలపక్ష రాజకీయ పార్టీలతో ఉద్యమం చేపడుతామని అన్నారు. మహాత్మ గాంధీ రాజకీయ పార్టీ నేతకాదు, జాతిపిత ప్రపంచ శాంతి దూత, శాంతి అహింసా సిద్ధాంతమే మహాత్మా గాంధీ , జిల్లా కలెక్టర్లకు వినతి పత్రలు, గాంధీ విగ్రహాల వద్ద సామాజిక ఆర్యవైశ్య వ్యాపార సీనియర్ సిటిజన్ రాజకీయ పార్టీ నేతలతో దేశ రాష్ట్ర స్థాయిలో ఉద్యమాన్ని నిర్మాణం చేపట్టడం, పోస్టు కార్డు ఉద్యమం, సంతకాల సేకరణతో పాటు రాష్ట్ర గవర్నర్ కు రాష్ట్రపతికి పంపాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వేత్త దిడ్డికాడి నర్సింగ్ రావు, కూరెళ్ళ జనార్ధన్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ సోమచంద్రగుప్త, వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జాల మహేష్, జర్నలిస్ట్ చౌల్లేటి గోవర్ధన చారి, సేవాలాల్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్,పట్టణ అధ్యక్షులు డాకూరి ప్రకాష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు వనం రాజు, బెల్దే ఆనంద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రంగా కృష్ణ, ఎండి అతార్, హనుమంతరావు, బచ్చు నాగేందర్ గుప్తా, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి రిటైర్డ్ఉద్యోగస్తులు కృష్ణారెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ధనుర్మాస మహోత్సవాలు ఆరంభం

**భక్తాలయంలో సుదర్శన - నారసింహ హొమం ప్రారంభం**



**హాలియా, డిసెంబర్ 17 జనంసాక్షి:** భక్తాలయం స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస మహోత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. 27 రోజుల పాటు జరగనున్న అష్టాక్షరీ సహిత సుదర్శన నారసింహ హొమం బుధవారం మొదటి రోజుతో మొదలైంది. ఉదయం ఆరాధన, అర్చన, సేవా కాలం, తీర్థ ప్రసాద గోష్టి అనంతరం విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, అగ్ని ప్రతిష్ట, మూల మంత్ర హొమాలు నిర్వహించారు. లోకకల్యాణం కోసం చేపట్టిన ఈ మహోత్సవాన్ని భక్తులు విజయవంతం చేయాలని స్థానాచార్యులు గోవర్ధన రాఘవాచార్యులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీనాథ ఆచార్యతో పాటు భక్తులు చంద్రకళ, మహాలక్ష్మి, రమణ, పద్మ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రాజశేఖర్ కుటుంబానికి ఆర్థిక సాయం



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 17 (జనంసాక్షి):**
భూదాన్ పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామానికి చెందిన ఏపూరి రాజశేఖర్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన అంత్యక్రియల కోసం ఇంద్రియాల బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు రూ.66,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ మెంబర్ నోముల మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఏడునోజు రాజానారాయణ, బీఆర్ఎస్ నాయకులు గరిసె జంగయ్య, బీజేపీ నాయకులు చింతల రామకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ మొగిలిపాక పోచయ్య, చింతల తిరుమలేష్, గడ్డం శెట్టి, సుర్వి రాము, బోయిని పరమేష్, గరిసె నరసింహ, పట్టణం గణేష్, చింతల హరికృష్ణ, కాథరాశి మల్లేష్, గరిసె బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల మన్ననలను పొందాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
వినియోగదారులకు నాణ్యమైన బంగారాన్ని అందించి వారి మన్ననలను పొందాలని సూర్యాపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు అంతటి విజయకుమార్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని పూల సెంటర్ లో శ్రీ వెంకటాద్రి జ్యువెలరీ షాపును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ఈ వ్యాపారంలో వినియోగదారులకు సర్వీస్ అందిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు మామిడి నాగ వెంకట హరీష్ కుష్మిత మాట్లాడుతూ కస్టమర్లకు ఎప్పటికప్పుడు నూతన మోడల్స్ ను నాణ్యత, మన్నికతో బంగారు ఆభరణాలను అందిస్తామని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంకు వచ్చిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ సింహాద్రి, ట్రెజరరి బుర్ల మధు, మామిడి శ్రీనివాస్, వెంకట రవితేజ, లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు బిగ్ అలర్ట్: రెండు, మూడు రోజులు కోల్డ్ వేవ్స్

**చలి ప్రభావం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సి.ఐ ఆది రెడ్డి**




**చండూరు డిసెంబర్ 17 (జనంసాక్షి)**
రాబోయే రెండు, మూడు రోజుల పాటు రాష్ట్రంలో కోల్డ్ వేవ్స్ ఉంటాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీని కారణంగా తీవ్రమైన చలి, పొగమంచు ఏర్పడే అవకాశం ఉన్నది. కావున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని బుధ వారం చండూరు సీ.ఐ ఆది రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... దట్టమైన పొగమంచు, కోల్డ్ వేవ్స్ దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉదయపు సమయాల్లో రోడ్లపై ప్రయాణించే వారు జాగ్రత్తలు పాటించాల్సిందిగా కోరారు. తెల్లవారుజామున ప్రయాణాలు చేయడం వాయిదా వేసుకోవడం మంచిది అని సూచించారు. వాహనాలకు మంచి లైటింగ్ కడిషన్ ఉండాలని అన్నారు, ఇండికేటర్స్ ఉపయోగించాలి. రోడ్డుపై ఒక వరసలో వెళ్ళాలి అని కోరారు. తక్కువ వేగంతో డ్రైవ్ చేయాలి, పాటలు మ్యూజిక్ పెట్టుకోవద్దు, ఓవర్ టేక్ చేయొద్దు, కచ్చితమైన మార్గంలో ఒకే లైన్ లో వాహనం నడపాలి, పదే పదే లైన్ క్రాస్ చేయొద్దు, ఇండికేటర్ ను వెయ్యాలి, వాహనాల మధ్యలో దూరం పాటించాలి, వాహన శబ్దాలను గుర్తించాలి ఇతర వాహన డ్రైవర్ లను ఇబ్బంది పెట్టకుండా అనుసరించాలి. రోడ్లపై పరిస్థితులు గమనించాలి అని కోరారు. ప్రజలు సురక్షితంగా ప్రయాణించి గమ్యం చేరుకోవాలని సి.ఐ ఆది రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే కుంభంను కలిసిన పెద్దగూడెం నూతన సర్పంచ్ లత నర్సిరెడ్డి

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 17 (జనంసాక్షి):
మండలంలోని పెద్దగూడెం గ్రామ నూతన సర్పంచ్ పక్కీర్ లత నర్సిరెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పక్కీర్ మల్లారెడ్డి, కందాడి యాదిరెడ్డి, పక్కీర్ యాది రెడ్డి, గట్టు రాంరెడ్డి, కాసుల మల్లేష్ గౌడ్, కాసుల బాలరాజ్, కంచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు

**కల్లూరు డిసెంబర్ 17(జనం సాక్షి)**
కల్లూరు మండలంలో మూడో విడత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు బుధవారంప్రశాంతంగా ముగిశాయి .మొత్తం 21 గ్రామపంచాయతీ సర్పంచులు 160 వార్డు సభ్యుల స్థానాలకు బుధవారం ఎన్నికల పోలింగ్ నిర్వహణ అధికారులు సిబ్బంది ఆధ్వర్యంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరిగింది. పురుషులు 16045, స్త్రీలు 16724 మొత్తం 32813 మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి పురుషులు 14554 మహిళలు 15218 మొత్తం 29772 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు..
మండలంలో90.71శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

కల్లూరు మండలంలో మూడో విడత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్అభ్యర్థుల వివరాలు
చిన్న కోరుకొండి..
పోచారం....( కట్టా ధనమ్మ)
తాళ్లూరు వెంకటాపురం... (నాయుడు వెంకట కృష్ణ)
తెలగవరం ...( ఎల్లమందల విజయలక్ష్మి)
మర్లపాడు.. (రాచబంటి చిన్న కృష్ణయ్య)
వెన్నవల్లి.. (ఖమ్మంపాటి లక్ష్మి)
పెద్ద కోరుకొండి...( దేవరపు నాగమణి)
చెన్నూరు..
లింగాల...( వేము కృష్ణ)
ఎర్ర బోయినపల్లి...( పోట్రు శ్రీనివాసరావు)
రఘునాథ గూడెం... (కుక్కా సుధారాణి)
చండ్రు పట్ల....) కాటమనేని విజయలక్ష్మి)
కొర్లగూడెం... (మోదుగు నాగజ్యోతి)
పేరువంచ....( కీసర నిర్మల మోహన్ రెడ్డి)
ముగ్గు వెంకటాపురం ... (వల్లమూడి బేబీ స్వరాజ్యం)
నారాయణపురం..( గొల్లమందల వెంకటేశ్వర్లు)
బత్తులపల్లి (గుగులోతు ఉమారాణి)
గోకవరం......( గుగులోతు శ్రీనివాసరావు)
లక్ష్మీపురం...... భూక్య రవీంద్రబాబు
పాయపూరు... కోలేటి శ్రీనివాసరావు
.ముచ్చవరం.....( శీలం కోటేశ్వరి)
ఓబులరావు బంజర.. (మాలోత్ అనురాధ)
యజ్ఞ నారాయణ పురం.. (కంచ పోగు సుజాత)
మొత్తం సర్పంచుల స్థానాలు 23 పంచాయితీ
ఏకగ్రీవ పంచాయతీలు (2 స్థానాలు కాంగ్రెస్)
స్వతంత్ర అభ్యర్థులు గెలిచినవి (2 స్థానాలు)
కాంగ్రెస్ (4 స్థానాలు).... స్వతంత్ర అభ్యర్థులు (కాంగ్రెస్ రెబల్స్ 2 స్థానాలు)
టిఆర్ఎస్ కైవసం చేసుకున్న సర్పంచ్ స్థానాలు 11
మరో రెండు పంచాయతీలు
(చిన్న కోరుకొండి, చెన్నూరు) సర్పంచి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది.

# టేకులపల్లి మండలంలో కాంగ్రెస్ దే పై "చేయి"

**టేకులపల్లి, డిసెంబర్ 17(జనం సాక్షి):**
మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో టేకులపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక పంచాయతీలు విజయం సాధించి ముందంజలో ఉంది.మండలంలో మొత్తం 36 గ్రామ పంచాయతీలకు గాను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 22 మంది విజయం సాధించగా, బీఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 9 మంది విజయం సాధించారు స్వతంత్రులు 5 గురు పంచాయతీల కైవసం చేసుకున్నారు. మండలంలో బుధవారం జరిగిన ఎన్నికల్లో పోటాపోటీగా ప్రచారం నిర్వహించి ఫలితాల కోసం ఎదురు చూసి రాత్రి వరకు ఫలితాలు వస్తూనే ఉన్నాయి. కాంగ్రెస్ గెలిచిన పంచాయతీలు ఇలా ఉన్నాయి. రోళ్లపాడులో కోడేం రాఘవమ్మ, కొత్తతండా (జి) మాలోత్ తారాచంద్, కుంటల్లా మోకాళ్ళ రమాదేవి, మెళ్లమడుగు ఇర్పా విజయ, కోయగూడెం కోరం సుభాష్ చంద్ర బోస్, కిష్టారం రామకృష్ణ, మొక్కంపాడు బానోత్ సురేష్, మద్రాస్ తండా బానోత్ గాంగ్లి, బోడు పాడెం స్వరూప, చింతలంక కంగల లక్ష్మి, ముత్యాలంపాడు క్రాస్ రోడ్ బానోత్ పూలబంతి, తొమ్మిదో మైల్ తండా బానోత్ పూర్ణ, బేతంపూడి ఊకె సునీత, లచ్చగూడెం ఎదళ్లపల్లి వెంకటేశ్వర్లు, చింతోనివెలక మెట్ల తులిశమ్మ, ప్రేగళ్లపాడు కోరం హనుమంతు, ఎర్రాయిగూడెం ఊకె రమేష్, పెట్రాంచెలక ఈసం రాజేశ్వరి, తడికలపూడి బానోత్ శంకర్ నాయక్, గంగారం ఇర్ప రుక్మిణి, కొప్పురాయి చింత కళ్యాణ్, కొత్తతండా (పీ) అజ్మీర అరుణ గెలుపొందారు. బీఆర్ ఎస్ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.. టేకులపల్లి బోడ బాలు, సుక్కాలబోడు బానోత్ రామ, బర్లగూడెం కుంజ సుగుణ, రామచంద్రునిపేట వాసం సువర్ణ, రాంపురం బర్మావత్ శివ, బద్దుతండా బానోత్ నరేష్, గోల్యాతండా లకావత్ నాక, గొల్లపల్లి కోరం సుజాత, సులానగర్ గుగులోత్ లక్ష్మానాయక్ గెలుపొందారు. ఇండిపెండెంట్లుగా గెలిచిన వారు దాసుతండా భూక్యా చందర్ సింగ్, తావుర్యతండా తేజావత్ అను, బిల్లుడుతండా భూక్యా లక్ష్మి, చంద్రుతండా బానోత్ సంతోష్, శంభునిగూడెం భట్టు శివలు గెలుపొందారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను న్యూ లైఫ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు మామిడి సాంసన్, గ్రేసమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ నటుడు, ప్రసంగికులు పాస్టర్ హెవెల్ రాజా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు వేల సంవత్సరాల క్రితం డిసెంబర్ 24న అర్ధరాత్రి దాటిన తర్వాత జీసస్ జన్మించారని, ప్రతి సంవత్సరం డిసెంబర్ 25వ తేదీన క్రిస్మస్ పండుగను జరుపుకుంటారని తెలిపారు.డిసెంబర్ మాసం అంటేనే క్రిస్మస్ గుర్తుకు వస్తుందన్నారు.ఈ నెల అంతా కూడా క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవరెండ్ ఎం.ప్రభుదాస్, పాస్టర్ రెవరెండ్ బిషప్ సల్మాన్ రాజ్, పాస్టర్ రెవరెండ్ పౌల్, పాస్టర్ రెవరెండ్ ప్రభుదాస్, పాస్టర్ రెవరెండ్ జాన్ మార్క్, పాస్టర్ రెవరెండ్ సామేల్, పాస్టర్ రెవరెండ్ బాబురావు, పాస్టర్ కిరణ్, ఫాస్టర్ రెవరెండ్ గాబ్రిల్ , అజర్య , జీవన్ మాథ్యూ, శాంత కుమారి, మామిడి బ్రదర్ రంజిత్ ఓపిర్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మీయ సమావేశం

**ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత**

**భువనగిరి, డిసెంబర్ 17(జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనే బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మీయ సమావేశం ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



**బయన్న గూడెం గ్రామపంచాయతీ**

# కాంగ్రెస్ కైవసం

**భారీ మెజార్టీతో గెలుపొందిన దొంతు సత్యవతి**

**పెనుబల్లి, డిసెంబర్17( జనంసాక్షి)**



పెనుబల్లి మండలం బయన్న గూడెం గ్రామపంచాయతీ అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దొంతు సత్యవతి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పై 268 భారీఓట్ల మెజార్టీతో గెలుపొందారు, గ్రామ పంచాయతీలో 10 వాటిలో గాను 9 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది, సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టాదయానంద్ ప్రధాన అనుచరుడు దొంతు మాధవ సతీమణి సత్యవతి గ్రామపంచాయతీలో ఇప్పటివరకు జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించారు.

**తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా పూస సాయిచరణ్ నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర గంగపుత్ర అధ్యక్షులు గడప శ్రీహరి**



**భువనగిరి, డిసెంబర్ 17(జనంసాక్షి)**
తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర రాష్ట్ర యువజన సంఘానికి ఉపాధ్యక్షునిగా భువనగిరి పట్టణానికి చెందిన పూస సాయిచరణ్ ని తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు గడప శ్రీహరి నియామక పత్రం అందజేయడం జరిగింది.ఈసందర్భంగా నూతనంగా నియామకమైన రాష్ట్ర గంగపుత్ర యువజన సంఘం ఉపాధ్యక్షుడు పూస సాయి చరణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గంగపుత్రుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వద్దకు తీసుకువెళ్లి పరిష్కార దిశగా పనిచేస్తానని మరి ముఖ్యంగా గంగపుత్ర సంఘం లో ఉన్న సభ్యులందరికీ ఐడెంటి కార్డులతో పాటు హెల్త్ కార్డులు మరియు ఇన్సూరెన్స్ పథకం అమల య్యేటట్టు కృషి చేస్తానని గంగపుత్ర యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేసి రాబోయే యువతరాన్ని కూడా గంగపుత్ర కుల వృత్తులపై సెమినార్ క్లాసులను నిర్వహిస్తామని అన్నారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగింది.

## విద్యార్థికి బహుమానం అందజేత

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు క్రిష్ణారెడ్డి**

**మునుగోడు డిసెంబర్ 17 (జనంసాక్షి):**



విద్యార్థికి బహుమానం అందించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా నాయకులు. మునుగోడు మండల కేంద్రానికి చెందిన దుబ్బ సాయి శ్రీ వర్షిత్ ఈ ఏడాది విద్యా సంవత్సరం 2025 వృత్తి విద్య కోర్సు (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్)లో 1000/991 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించి మునుగోడుకే వన్నెతెచ్చిన సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని నల్లగొండ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దైద కృష్ణా రెడ్డి పదివేల రూపాయలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరిక రాంబాబు,నరసింహ లు కలిసి విద్యార్థికి అందించి,శాలువాతో సన్మానించి అభినందించారు. ముమ్ముందు కూడా విద్యార్థికి పై చదువులకు ఏ అవసరం వచ్చినా కృష్ణారెడ్డి ముందు ఉంటాడని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.

## పెనుబల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**పెనుబల్లి, డిసెంబర్ 17(జనంసాక్షి)**

పెనుబల్లి మండలంలో జరుగుతున్న మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బుధవారం పెనుబల్లి గ్రామపంచాయతీ పోలింగ్ బూత్ ను కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్ లో ఏర్పాట్లు. పోలింగ్ సరళి తదితర అంశాలపై ఆరా తీశారు. పోలింగ్ నిర్వహణలో ఓట్ల లెక్కింపులో ఎటువంటి అవకతవకలకు టావులేకుండా జాగ్రత్త వహించాలని పోలింగ్ అధికారులకు సూచనలు జారీ చేశారు.



## గొల్లపుడి నరసింహారావుకి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం, (జనంసాక్షి):**

గోపాలపురం బీఆర్ఎస్ నాయకులు, శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థల అధినేత గొల్లపుడి రాంప్రసాద్ తండ్రి గొల్లపుడి నరసింహారావు అనారోగ్యంతో ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గోపాలపురంలోని రాంప్రసాద్ నివాసానికి చేరుకొని అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాంప్రసాద్ కు ధైర్యం చెప్పి ఓదార్చరు. నరసింహారావు ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు. కార్యక్రమంలో ఆయన వెంట డిసిసిబి మాజీ చైర్మన్



కూరాకుల నాగభూషయ్య యాదవ్, బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ ఉపమేయర్ బత్తుల మురళి తదితరులు ఉన్నారు.

## మైక్ అనౌన్స్ తో పోలింగ్ కేంద్రం కట్టుదిట్టం

**పెనుబల్లి, డిసెంబర్ 17(జనంసాక్షి):**

పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి , వి ఎం. బంజర్ గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు మైక్ అనౌన్స్ స్పీకర్లు ఏర్పాటు చేసి స్పెషల్ స్క్వాడ్ ఎస్ఐ అనౌన్స్ ద్వారా వంద మీటర్ల పరిధిలో ఓటర్లను కట్టుదిట్టం చేశారు. పెనుబల్లి మండలంలో ఏ గ్రామ పంచాయతీలో చేయని విధంగా వి ఎం బంజర్ ఎస్ ఐ కె వెంకటేష్ వినూత్న రీతిలోమైక్ ఎనౌన్స్ తొ పోలింగ్, కౌంటింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా భద్రతా చర్యలు నిర్వహించారు.




## మంత్రి పొంగులేటిని కలిసిన దమ్మపేట నూతన సర్పంచ్,కాంగ్రెస్ నాయకులు

దమ్మపేట డిసెంబర్ 17 (జనంసాక్షి): దమ్మపేట పంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నికైన పగడాల రమాదేవి రాంబాబు,వార్డు మెంబర్లు తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.నూతన ప్రజా ప్రతినిధులను సాదరంగా ఆహ్వానించి అభినందనలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలియపరుస్తూ,గ్రామపంచాయతీని అభివృద్ధి పదంలో నడుపుతూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్న శెట్టి యుగంధర్,చామర్తి గోపిశాస్త్రి,జెట్టి వెంకటేశ్వరరావు.



# ఏఐటియుసి పోరాట ఫలితమే కార్మికులకు వేతనాలు



**కల్లూరు డిసెంబర్ 17(జనంసాక్షి)**

ఏఐటియుసి పోరాట ఫలితంగా కల్లూరు మున్సిపాలిటీ ఉద్యోగులకు రెండు నెలల వేతనాలు అందాయని ఏఐటియుసి నాయకులు వి రాంబాబు తెలియజేశారు. బుధవారం మున్సిపాలిటీ కమిషనర్ రెండు నెలల వేతనాలు చెక్కును సమైక్య ద్వారా అందించేందుకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేము రాంబాబు నాయకులు మాట్లాడుతూ ఆరు నెలల నుంచి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న సమయంలో పలుదపాలుగా ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేయడంతో అధికార యంత్రాంగం స్పందించిందన్నారు.. అనంతరం మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్, మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు , పట్టణ ప్రణాళిక అధికారి భాస్కర్ లను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు దామాల దయాకర్, కల్లూరు మున్సిపాలిటీ కార్మికులు ఓడల కృష్ణమూర్తి,సయ్యద్ వజీర్ మియ చింతపల్లి శీను, సుధాకర్, యశోద, ఉపాధ్యక్షులు నల్లగట్ల చిన్నా , వేము చార్లెస్, మోదుగు సీతమ్మ, లక్కినేని ప్రవీణ్ ,అంజలి , కంభంపాటి ప్రకాష్, జినుగు మణిరాజ్, సభ్యులు జగదీష్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ బాణాల వెంకట రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తాం

**○పేద వర్గాలకు, పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం,, ○వాగ్దేవి విద్య సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి..**

**కోదాడ,( జనం సాక్షి):**

పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే తపనతో, పేద వర్గాలకు ఎల్లప్పుడూ బాసటగానిలబడిన స్వర్గీయ బాణాల వెంకటరెడ్డి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని వాగ్దేవి విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అన్నారు. వెంకట రెడ్డి ఎనిమిదవ వర్ధంతిని రేస్ ఐఐటి, , రేస్ రెసిడెన్షియల్ బాలికల మరియు, వాగ్దేవి ఇంటర్ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట రెడ్డి సతీమణి విద్యాసంస్థల చైర్మన్ వసంత వెంకటరెడ్డి, కుమార్తె డాక్టర్ బాణాల స్వేచ్ఛతో కలిసి పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు.వెంకట రెడ్డి లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ జిల్లా మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ మాట్లాడుతూ.ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి తన ప్రజ్ఞ పాటవాలతో విద్యాసంస్థలను స్థాపించి తక్కువ ఫీజు తో ఎందరో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి జీవితాలకు ఉన్నత బాటలు ఏర్పరచిన గొప్ప విద్యావేత్త అన్నారు. .మారుమూల ప్రాంతాలకు కూడా విద్య వ్యవస్థను పటిష్టం చేయగలిగితే, అనేక మందికి విద్యను నేర్పించగలిగితే తాను అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని విద్యా వ్యవస్థలపై తన మార్గాన్ని మళ్ళించాడు. విద్యా వ్యవస్థలను స్థాపించి తక్కువ ఫీజులను ఆర్జించి, అనేక వందలాదిమంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించారూ, తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుతున్న క్రమంలో అనుకోని మృత్యువు ఆయనను కబలించింది అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది ఉయ్యాల నరసయ్య, డాక్టర్ సురేష్, నరసింహారావు, సిరికొండ శ్రీనివాస్, మధు, శివ శంకర్, లక్ష్మయ్య, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# బాధితురాలు నాగమణికి టిఎస్ఎస్‌యుఎస్ ఆర్థిక సహాయం

❑ నాగమణి ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వినతి ❑ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం డిమాండ్

**బూర్గంపహాడ్ డిసెంబర్ 17 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల విద్యావనరుల కేంద్రంలో అటెండర్ గత 15 సంవత్సరాలు గా సర్వీస్ చేస్తున్న నాగమణికి రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆమెకు టి ఎస్ ఎస్ యు ఎస్ జిల్లా కమిటీ తరఫున ఆర్థిక సహాయం అందజేశారు. గత నెలలో విధి నిర్వహణలో భాగంగా కార్యాలయానికి వస్తున్న క్రమంలో దురదృష్టవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయ్యారు. తీవ్ర గాయాల పాలైన ఆమె శస్త్ర చికిత్సకు దాదాపు రెండు లక్షలు ఖర్చు అయ్యింది. అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్న ఆమెకు ఇల్లు గడవని పరిస్థితి ఎదురయింది. ఇదిలా ఉండగా ప్రభుత్వం సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఉంటే వారికి హెల్త్ కార్డ్ ఉండేదని, ప్రభుత్వం నాగమణి కి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా కమిటీ తరుపున ప్రభుత్వాన్ని కోరారు.



ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చందు భట్టు, ప్రధాన కార్యదర్శి సిద్దు, మహిళా అధ్యక్షురాలు తులసి, నాయకులు మోహన్, రామకృష్ణ, కుమారి, నరేష్ పాల్గొన్నారు. నాగమణి కి సహాయం చేసిన ప్రతీ ఒక్కరికీ జిల్లా కమిటీ తరుపున పేరు పేరు న కృతజ్ఞతలు తెలియజేశారు.

# బండిపాడులో గ్రామ పంచాయతీ కార్మికుడు,అతని తల్లిపై పై దాడి

కామేపల్లి,డిసెంబర్ 17 (జనంసాక్షి): కామేపల్లి మండల పరిధిలోని బండిపాడు గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికుడు,అతని తల్లి పై కొందరు వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. వివరాలు ఇలా ఉన్నాయి. గత రెండు రోజుల క్రితం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నికైన వ్యక్తి గెలుపు కు పరోక్ష కారణం బండిపాడు గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు మేకల మల్లి ఖార్జున్ రావు అని బావించిన పంచాయతీ ఎన్నికల్లో ఓడి పోయిన సర్పంచ్ వర్గానికి చెందిన ఆరుగురు వ్యక్తులు ఆ కార్మికుడు,అతని తల్లి యశోద పై నడిరోడ్డులో బుధవారం విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. తమపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీనిపై జరిగిన దాడికి పోలీసులను వివరణ కోరగా దరఖాస్తు వచ్చిన మాట వాస్తవమేనని విచారించి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

**నిందితులను కఠినంగా శిక్షించాలి**

బండిపాడు గ్రామంలో గ్రామ పంచాయతీ వర్కర్ మేకల మల్లి ఖార్జున్ రావు అతని తల్లి పై



నడిరోడ్డు మీద దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని గ్రామ పంచాయతీ వర్కర్ల సంఘం కార్యదర్శి శిలపాక శేషయ్య. ఇసాక్. చందర్ వెంకటేష్ తదితరులు డిమాండ్ చేశారు.లేకుంటే ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పనిచేస్తాం

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణని కలిసిన ఊట్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ లక్ష్మీ కుమారి, ఉపసర్పంచ్ సాధు జోషి**

**అశ్వారావుపేట డిసెంబర్ 17, (జనంసాక్షి):** అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లక్ష్మికుమారి, ఉప సర్పంచ్ సాదు జోషి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఈరోజు స్థానిక ఎమ్మెల్యే గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన పనులపై ఎమ్మెల్యేతో వారు స్వల్పంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండుగులపల్లి తన క్యాంప్ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మికుమారి, ఉప సర్పంచ్ సాదు జోషిలను సాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ప్రజల ఆశలు, నమ్మకాలకు అనుగుణంగా పనిచేయాలని, గ్రామ అభివృద్ధే



లక్ష్యంగా సమిష్టిగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీలకు ప్రాధాన్యత పెరిగిందని, అవసరమైన నిధులు, పథకాలు గ్రామానికి తీసుకొచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.సర్పంచ్ లక్ష్మికుమారి మాట్లాడుతూ ఎమ్మెల్యే జారెఆది నారాయణ సహకారంతో ఊట్లపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ సాదు జోషి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పనిచేస్తామని పేర్కొన్నారు. వార్డు సభ్యులు కూడా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, అశ్వారావుపేట మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు కోవ్వాసి దుర్గారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సత్యం రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటితో రేషన్ గడువు పొడిగింపు

## ముగియనున్న గడువు, మరో రెండు రోజులు అవకాశం

**చండూరు డిసెంబర్ 17 (జనంసాక్షి)** డిసెంబర్ నెల రేషన్ పంపిణీ గడువు నేటితో ముగియనుండగా, ప్రజల సౌకర్యార్థం మరో రెండు రోజులు పొడిగించినట్లు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డి.టి మాచన రఘునందన్ తెలిపారు. బుధవారం చండూరులో ఆయన మాట్లాడుతూ... ఇప్పటివరకు రేషన్ తీసుకోని వారు ఈ నెల 19వ తేదీ వరకు తీసుకోవచ్చని, డీలర్లు అందరూ రేషన్ షాపులను ఈ నెల 19వ తేదీ వరకు తెరిచి ఉంచాలని స్పష్టం చేశారు.



# విద్యుత్ షాక్ సర్క్యూట్ తో యువకుడు మృతి

○ కుటుంబానికి న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గ్రామస్తుల ధర్న

○ స్తంభించిన ట్రాఫిక్ నాయకుల హామీతో ఉపసంహరించిన గ్రామస్తుల ధర్నా

**పెన్ పహాడ్ డిసెంబర్ 17 (జనంసాక్షి) :** విద్యుత్ షాక్ సర్క్యూట్తో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గూడెపుకుంట తండా గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన భూక్య సైదా కుమారుడు భూక్య హరిలాల్ (28) ఇంట్లో సెల్ఫోన్ ఛార్జింగ్ పెడుతుండగా విద్యుత్ షాక్ సర్క్యూట్ జరిగి అక్కడిక్కడే మృతి చెందాడు అంతేకాకుండా గ్రామంలో భూక్య శ్రీను, జెరుపుల మస్తాన్, భూక్యమోహన్, భూక్య సైదాలకు కూడా విద్యుత్ షాక్ తగిలిందని వారికి స్వల్ప గాయాలు అయ్యాయని అన్నారు. గత మూడు రోజుల క్రితమే స్థానిక ట్రాన్స్ఫార్మర్ డిబి లోపం వల్ల గ్రామంలో ప్రతి ఇంట్లో విద్యుత్ షాక్ వస్తుందని విద్యుత్తు అధికారులకు తెలియజేస్తే వారు పట్టించుకోలేదని తాత్కాలిక మరమ్మతులు చేశారు. తప్ప తిరిగి పరిశీలన చేయకపోవడంతో



గ్రామంలో అన్ని ఇండ్లకు విద్యుత్తు సరఫరా జరిగిందని ఏ వస్తువు ముట్టుకున్న విద్యుత్తు షాక్ వస్తుందని దీంతో ఈ ప్రమాదం జరిగి యువకుడు ప్రాణాలు కోల్పోయాడని ఒక్కగాను ఒక కుమారుడు చనిపోవడంతో తండ్రి సైదా గ్రామస్తులతో కలిసి మృతదేహాన్ని పోలీస్ స్టేషన్ వద్ద ఉంచి ప్రధాన రహదారిపై కుటుంబానికి న్యాయం చేయాలని, ఎక్స్గ్రేషియా అందించాలని సుమారు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. దీంతో స్పందించిన పోలీసులు నాయకులు విద్యుత్ అధికారులతో మాట్లాడి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నా నిర్వహించారు మృతునికి భార్య అనిత, బాబు ఉన్నారు మృతుని తండ్రి సైదా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదించారు...